నేటి దినపత్రిక
# సూర్య
17వ వసంతంలోకి...
ఎన్టీఆర్ - కృష్ణా
గురువారం 30 నవంబర్ 2023 పేజీలు 8

జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జిల్లా క్రీడాకారులు రాణించడం

# గర్వకారణం





- యువ క్రీడాకారులు ప్రతిభ ద్వారా అంతర్జాతీయ స్థాయి గుర్తింపు పొందాలి
- క్రీడా ప్రతిభను వెలికితీసేందుకే ఆడుదాం ఆంధ్రను నిర్వహిస్తున్నాం
- నేషనల్ ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్-2023 ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకొని నేటితరం యువత క్రీడా ప్రతిభ ద్వారా జిల్లాకు

2

# అభివృద్ధే లక్ష్యం

ప్రజల సంక్షేమమే ప్రధానం : నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగరపాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి బుధవారం ఉదయం పశ్చిమ నియోజకవర్గం, 46వ డివిజన్లో "వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం"లో భాగంగా సాయి శ్రీ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, గాంధీ బొమ్మ సెంటర్ దగ్గర ఉన్న వైయస్సార్సీపి కార్యాలయంలో వైయస్సార్సీపీ

2

# 30న గవర్నర్ పర్యటన

- పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి
- రాకపోకలకు ఇబ్బంది కలగకుండా పోలీస్ బందోబస్తు
- జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ఈనెల 30వ తేదీన రాష్ట్ర గవర్నర్ పర్యటనకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు మిగతా 2లో...

ఓటు ఒక ఆయుధం.. ఓటే మనకు ఆధారం... 8లో...
తీరనున్న మంచినీటి కొరత 8లో...
సామాజిక బస్సు యాత్ర చేసే అర్హత వైసీపీకి లేదు 5లో...
పార్టీలకు అతీతంగా అన్ని కుటుంబాలకు మేలు చేశాం 4లో...

# ఇంటి వద్దే నిత్యావసర సరుకులు

- వాలంటీర్ల సమన్వయంతో పంపిణీ ప్రదేశాలను గుర్తించండి
- ప్రతీ నెల 1వ తేదినే సరుకుల పంపిణీ ప్రారంభించండి
- జాయింట్ కలెక్టర్ డా. పి. సంపత్ కుమార్



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** కార్డుదారులకు ఇంటి వద్దే నిత్యావసర సరుకులను పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డా. పి. సంపత్ కుమార్ అధికారులను ఆదేశించారు. నగరంలోని ఆరండల్‌పేట బి.ఆర్ అంబేద్కర్ భవన్‌లో యండియు ఆపరేటర్లు, చౌక ధరల దుకాణ డీలర్లు, పౌరసరఫరాల అధికారులు సిబ్బందితో నిత్యావసర సరుకుల పంపిణీ పై బుధవారం జాయింట్ కలెక్టర్ డా.పి.సంపత్ కుమార్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ మాట్లాడుతూ ప్రతీ నెల కార్డుదారులకు నిత్యావసర సరుకులను మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్ (యండియు) వాహనాల ద్వారా ఇంటి వద్దనే పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ విధానాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీనిలో భాగంగా డిసెంబర్ 1వ తేది నుండి అన్ని యండియు వాహనాల ఆపరేటర్లు ఉదయం 7 గంటల నుండే కార్డు దారుల ఇంటి వద్దనే సరుకులను పంపిణీ చేయాలని ఆదేశించారు. పౌరసరఫరాల అధికారులు, యండియు ఆపరేటర్లు, గ్రామ వార్డు సచివాలయాల పరిధిలోని వాలంటీర్లతో సమన్వయం చేసుకుని ఆయా కార్డుదారుల మిగతా 6లో

# జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జిల్లా క్రీడాకారులు రాణించడం గర్వకారణం








(మొదటిపేజీ తరువాయి)

మరింత పేరుప్రఖ్యాతలు తీసుకురావాలని.. జాతీయస్థాయి క్రీడలకు నగరం ఆతిథ్యమివ్వడం గర్వకారణమని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. నగరంలోని చెన్నుపాటి రామకోటయ్య మునిసిపల్ ఇండోర్ స్టేడియంలో ఏపీ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ (ఏపీటీటీఏ) ఆధ్వర్యంలో నేషనల్ ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్-2023ను బుధవారం జిల్లా కలెక్టర్ డిల్లీరావు లాంఛనగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ జిల్లాకు చెందిన పీవీ సింధు, కోనేరు హంపి, ఎంఆర్ లలిత్ బాబు, జ్యోతి సురేఖ, బి.ధీరజ్, ఎన్.అనూష వంటి ఎంతోమంది ప్రతిభావంతులైన క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభకనబరిచి జిల్లా పేరును ప్రపంచ పటంలో నిలపటం గర్వకారణమన్నారు. టేబుల్ టెన్నిస్ క్రీడలో కరణం స్ఫూర్తి, శైలు నూర్‌బాషా లు జాతీయస్థాయిలో గుర్తింపు పొందారన్నారు. నూర్‌బాషా క్రీడాప్రతిభను గుర్తించి ఆమెకు పోస్టల్ డిపార్ట్‌మెంటులో ఉద్యోగావకాశం కల్పించడం జరిగిందన్నారు. రాష్ట్రానికి చెందిన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం నగదు ప్రోత్సాహకాలతో పాటు ఉద్యోగావకాశాలను కల్పిస్తోందన్నారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని యువ క్రీడాకారులు వారి క్రీడా ప్రతిభను చాటిచెప్పేందుకు కృషిచేయాలన్నారు. క్రీడాకారుల్లో ప్రతిభను వెలికితీసేందుకు ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా క్రీడా సంబరాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు ఇప్పటికే సన్నాహక ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. గ్రామ, మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో పోటీలను నిర్వహించడం ద్వారా క్రీడాకారులను మరింత ప్రోత్సహించి, వారి ప్రతిభాపాటవాలను మరింత పెంచేందుకు ఆయా క్రీడల్లో శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. నేషనల్ ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్-2023 మెగా క్రీడా ఈవెంట్‌కు జిల్లా ఆతిథ్యమివ్వడం, మునిసిపల్ ఇండోర్ స్టేడియం వేదిక కావడం అభినందనీయమన్నారు. ఇందుకు కృషిచేసిన భారత్, ఏపీ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్లకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారులు తమ ప్రతిభను చాటిచెప్పేందుకు, కొత్త ఛాంపియన్లు అవతరించేందుకు ఇదో గొప్ప వేదిక అని పేర్కొంటూ క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఈవెంట్‌కు అవసరమైన సహాయసహకారాలు అందిస్తున్నామని.. ఇంకా ఎలాంటి సహకారం అవసరమైనా అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ డిల్లీరావు తెలిపారు.

వారం రోజుల పాటు ఛాంపియన్‌షిప్ పోటీలు: ఏపీటీటీఏ ప్రెసిడెంట్ కేవీఎస్ ప్రకాష్‌రావు నవంబర్ 29 నుంచి డిసెంబర్ 5వ తేదీ వరకు వారం రోజుల పాటు నేషనల్ ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్-2023 పోటీలు జరగనున్నట్లు ఏపీ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కేవీఎస్ ప్రకాష్‌రావు తెలిపారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి 1600 మంది క్రీడాకారులకు పైగా ఈ పోటీల్లో పాల్గొననున్నట్లు వెల్లడించారు. ఈ క్రీడలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. యువ క్రీడాకారులు తమ ప్రతిభను చాటిచెప్పేందుకు ఈ పోటీలు అత్యున్నత వేదిక అని పేర్కొన్నారు. నేషనల్ ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్-2023 పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఏపీటీటీఏ ప్రెసిడెంట్ కేవీఎస్ ప్రకాష్‌రావు, టీటీఎఫ్ఐ జనరల్ సెక్రటరీ కమలేష్ మెహతా, విశ్రాంత ఐటీ కమిషనర్, ఐఆర్ఎస్ అధికారి కేవీఎస్ రాజేంద్ర కుమార్, ఏపీటీటీఏ వైస్ ప్రెసిడెంట్ వి.భాస్కర్‌రామ్, టీటీఎఫ్ఐ వైస్ ప్రెసిడెంట్ గుణలన్, టీటీఎఫ్ఐ ఛాంపియన్‌షిప్ మేనేజర్ గణేష్ నీలకంఠం అయ్యర్, ఏపీటీటీఏ ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.విశ్వనాథరావు, ట్రెజరర్ పీవీ పాండురంగారావు, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సీహెచ్ విజయ్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

**అర్జున అవార్డు గ్రహీతలకు సత్కారం**

పోటీల ప్రారంభోత్సవం సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు.. ఏపీటీటీఏ, టీటీఎఫ్ఏ ప్రతినిధులు అర్జున అవార్డు గ్రహీతలను ఘనంగా సత్కరించారు. అర్జున అవార్డులు పొంది విశిష్ట గుర్తింపు సాధించిన కమలేష్ మెహతా, ఎస్.రామన్, జి.సాతియన్, ఆకుల శ్రీజలను సత్కరించారు.



జిల్లాకు చెందిన పదేళ్ల టి.సాయి మాన్విత్ ఈ ఏడాది నవంబర్ 21 నుంచి 27వరకు గుజరాత్ రాష్ట్రం వడోదరలో జరిగిన మూడో నేషనల్ ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్‌లో కాంస్య పతకం సాధించాడు. జిల్లా నుంచి తొలిసారిగా టేబుల్ టెన్నిస్ జాతీయ టోర్నమెంట్‌లో జాతీయ పతకం సాధించిన సాయి మాన్విత్‌ను జిల్లా కలెక్టర్ డిల్లీరావు.. ఏపీటీటీఏ, టీటీఎఫ్ఏ ప్రతినిధులతో కలిసి సత్కరించారు. సాయి మాన్విత్ కోచ్‌లు రుత్విక్, యాకూబ్‌లకు కూడా అభినందనలు తెలియజేశారు. సాయి మాన్విత్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సొంతం చేసుకోవాలని ఆకాంక్షించారు.

# అభివృద్ధే లక్ష్యం






(మొదటిపేజీ తరువాయి)

జెండా ఆవిష్కరణ చేశారు తదుపరి అదే డివిజన్లో ఉన్న 144వ సచివాలయంలో “పల్లెకు పోదాం కార్యక్రమం”లో పాల్గొని సక్షేమ బోర్డు ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ, జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు ఏ రకంగా లబ్ధి చేకూరుతున్నది అన్నది ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని. గత ప్రభుత్వం లో ప్రజలు ఏ విధంగా నిర్లక్ష్యానికి గురయ్యారు అని, అప్పటి ప్రభుత్వ పాలనలో ప్రజలకు జరిగిన అన్యాయం కానీ జగనన్న ప్రభుత్వంలో జరుగుతున్న న్యాయం కానీ ఏ రకంగా జరుగుతున్నది అన్నది ఈ కార్యక్రమం ద్వారా ప్రజలందరూ తెలుసుకుంటారని అన్నారు. పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్ సహాయ సహకారాలతో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దృఢ సంకల్పంతో విజయవాడ నగరం ఎంతగానో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేశారని, లబ్ధిదారులందరికీ లబ్ధి చేకూర్చటమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని, గత ఐదేళ్ల కాలంలో విజయవాడ ఎంతగానో అభివృద్ధి చెందుతుందని. లబ్ధిదారులు విజయవాడ నగర అభివృద్ధిని, వారి అనుభవాల ద్వారా పంచుకున్నారని. ఇటువంటి కార్యక్రమాల్ని అమల్లోకి తెస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.



# 30న గవర్నర్ పర్యటన

(మొదటిపేజీ తరువాయి)

అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ అదనపు పోలీసు అధికారులు శ్రీహరి రావు, ఎస్విడి ప్రసాద్ లతో కలిసి విజయవాడ మార్గంలో ఉన్న సుమా కన్వెన్షన్ హాల్ లో రాష్ట్ర గవర్నర్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించి వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో భాగంగా ఈనెల 30వ తేదీన మచిలీపట్నం మండలం సుల్తానగరానికి సంబంధించి విజయవాడకు వెళ్లే జాతీయ రహదారి మార్గంలో ఉన్న సుమా కన్వెన్షన్ హాల్లో జరిగే కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, రాకపోకలకు ఇబ్బంది కలగకుండా గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. రాష్ట్ర గవర్నర్ ప్రయాణించే మార్గంలో, సుమా కన్వెన్షన్ హాల్లో, పరిసర ప్రాంతాల్లో ఎక్కడా కూడా చెత్తాచెదారాలు లేకుండా వాటిని తొలగించాలని సూచించారు. గవర్నర్ రాకపోకలను, పోలీసు గౌరవ వందనం, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రదర్శించే వాహనం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ అధికారులతో చర్చించారు. వేదిక పటిష్టంగా ఉండాలని, సుందరంగా తీర్చిదిద్దాలని, ప్రముఖులకు, లబ్ధిదారులకు, మీడియాకు, ప్రజలకు ప్రత్యేక గ్యాలరీలు ఏర్పాటు చేయాలన్నారు.

నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలని, వచ్చిన ప్రజలకు మంచినీటి సౌకర్యం కల్పించాలని, వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయాలని, అగ్ని ప్రమాదాలు నివారణకు అగ్నిమాపక వాహనాలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 17 సంక్షేమ పథకాలకు సంబంధించిన ప్రదర్శనశాలలను పక్కాగా ఏర్పాటు చేయాలన్నారు. ఇందుకు సంబంధించిన లబ్ధిదారులను ముఖాముఖి మాట్లాడేందుకు సిద్ధం చేయాలన్నారు. కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఒక వేదిక ఏర్పాటు చేయాలన్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట జెడ్పి సీఈవో వీ జ్యోతి బసు, డిపిఓ నాగేశ్వర్ నాయక్, డి ఆర్ డి ఎ పి డి పిఎస్ఆర్ ప్రసాద్, డ్వామా పిడి సూర్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ చంద్రయ్య, మచిలీపట్నం ఆర్డీవో ఎం వాణి, డీఎస్ఓ పార్వతి, డి ఎం హెచ్ ఓ డాక్టర్ గీతాబాయి, ఉద్యాన అధికారి జే. జ్యోతి డిఎస్పి మాధవరెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# అయ్యప్ప నామస్మరణతో మారుమోగిన రేమల్లె





**హనుమాన్ జంక్షన్, నవంబర్ 29, మేజర్ న్యూస్ :** బాపులపాడు మండలం రేమల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన అయ్యప్ప స్వామి ఆలయంలో బుదవారం ఉదయం అక్కినేని బాపూజీ గురుస్వామి పర్యవేక్షణలో తడికమళ్ళ ప్రసాద్ గురుస్వామి ఆధ్వర్యంలో కేరళ గురుస్వామి ఏ.మధుసూదన్ నంభూద్రి అయ్యప్ప స్వామి వారి విగ్రహ ప్రతిష్ట, వాయు ప్రతిష్ట గావించారు. ప్రతిష్టా కార్యక్రమం అనంతరం అవు నెయ్యి, అవు పాలతో స్వామి వారికి అభిషేకం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అయ్యప్ప నామ స్మరణతో రేమల్లె గ్రామం మారుమ్రోగింది. మధ్యాహ్నం వేలాది మంది భక్తులకు అన్నసమారాధన ఏర్పాటు చేశారు.

ఈ గుడి నిర్మాణానికి, అన్నసమారాధనకు, ఈ కార్యక్రమ నిర్వహణకు గ్రామస్థులు ఎంతగానో సహకరించారని నేను నిమిత్త మాతృడనని గ్రామానికి చెందిన అక్కినేని బాపూజీ గురుస్వామి అన్నారు. బుదవారం రాత్రి శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి వారి పడి పూజ, భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పడిపూజకు రేమల్లె, హనుమాన్ జంక్షన్ చుట్టు పక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున అయ్యప్ప స్వామి భక్తులు, శివ భక్తులు, భవానీ భక్తులు హాజరై భక్తి పారవశ్యంలో మునిగితేలారు.

# ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ సమక్షంలో కరిముల్లా జన్మదిన వేడుకలు





**నందిగామ, నవంబర్ 29, మేజర్ న్యూస్:** పట్టణంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,ముస్లిం చైతన్య వేదిక అధ్యక్షులు దుబాయ్ కరిముల్లా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు, శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ మంగళవారం ఆయన నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయనతో ప్రత్యేకంగా కేక్ కట్ చేయించి, పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ని, ముస్లిం చైతన్య వేదిక అధ్యక్షులు దుబాయ్ కరిముల్లా ని స్థానిక యువత సత్కరించారు. నందిగామ పరిసర ప్రాంతాల్లో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సాటి వారికి తన వంతు సహకారాలు అందిస్తూ ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచిన దుబాయ్ కరీం భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఉదయభాను తీరుపై టీడీపీ నేతలు ఫైర్



**జగ్గయ్యపేట: నవంబర్ 29 న్యూస్ :** మండలంలోని షేర్ మొహమ్మద్ పేట గ్రామంలో బుధవారం స్థానిక శాసనసభ్యులు సామినేని ఉదయభాను షేర్ మహమ్మద్ పేట నుండి గండ్రాయి వెళ్లే రోడ్డు పరిశీలించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ షేర్ మహమ్మద్ పేట గ్రామం నుండి గండ్రాయి మీదుగా తెలంగాణ రాష్ట్రం వెళ్లే ఈ రోడ్డు ఇంత అద్వానంగా తయారవడం చాలా బాధాకరమని అన్నారు. రోడ్డు మరమత్తు పనులను చేపట్టడానికి టిడిపి నాయకులే అడ్డుపడుతున్నారని అన్నారని సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో వెంటనే స్పందించిన టిడిపి నాయకులు ఉదయభాను మాటలపై ఫైర్ అయ్యారు. ఎంతో రాజకీయ అనుభవం ఉన్న ఉదయభాను ఈ విధంగా మాట్లాడటం సిగ్గు చేటుగా ఉందని తాను చేసిన అభివృద్ధి గురించి గర్వంగా చెప్పుకునే ఉదయభాను నియోజకవర్గంలో అధ్వానంగా ఉన్న రోడ్ల పరిస్థితి గురించి టిడిపి నాయకుల పై ఆరోపణలు చేయడం సమంజసం కాదని విమర్శించారు. టిడిపి ప్రభుత్వంలో చేసిన పనులకే డబ్బులు ఇవ్వకపోవడంతో కాంట్రాక్టర్లు ఆర్థికంగా నష్టపోయారని వారు అన్నారు. అందువలనే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి పనులను చేసేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రావడంలేదని అన్నారు. వైసిపి నాయకులు అక్రమ మైనింగ్, ఇసుక రవాణా చేయటం వలనే ఈ ప్రాంతంలో రోడ్లు అద్వానంగా మారాయని వారు అన్నారు. ఇప్పటికైనా ఉదయభాను ప్రగల్భాలు మానేసి చేతనైతే నియోజకవర్గ అభివృద్ధికి దోహదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో షేర్ మహమ్మద్ పేట గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## భారీ అనాప్లాస్టిక్ ఎపెండిమోమాతో బాధపడుతున్న మూడేళ్ల చిన్నారికి ఏవోఐలో విజయవంతంగా చికిత్స



**గుంటూరు మేజర్ న్యూస్ :** విజయవాడలోని అమెరికన్ ఆంకాలజీ ఇనిస్టిట్యూట్ గుంటూరులో గ్రేడ్ 3 సీఎన్ఎస్ ట్యూమర్ అయిన అనాప్లాస్టిక్ ఎపెండిమోమాతో బాధపడుతున్న మూడేళ్ల చిన్నారికి విజయవంతంగా చికిత్స అందించింది. కేంద్ర నాడీ వ్యవస్థను అనాప్లాస్టిక్ ఎపెండిమోమా ప్రభావితం చేస్తుంది. ఈ చిన్నారి ఎంఆర్ఐ మెదడు పరీక్షలను చేసినప్పుడు, మెదడు వెనుక భాగంలో కణితిని గుర్తించారు. మెదడు, వెన్నుపాము లోపల సెరెబ్రోస్పానియల్ ఫ్లూయిడ్ యొక్క సంతులనం, ప్రసరణపై ప్రభావితం చేసే రీతిలో ఈ కణితి ఉందని గుర్తించారు. ఏవోఐలోని కన్సల్టెంట్ రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ కె.సుధాకర్ నేతృత్వంలోని వైద్య నిపుణుల బృందం, డాక్టర్ సాయిబాబు, అనస్థీషియాలజీ మద్దతుతో, జీజీహెచ్ ఎక్సిషన్ సర్జరీ నిర్వహించారు. హిస్టోపాథాలజీ ఎగ్జామినేషన్ అనాప్లాస్టిక్ ఎపెండిమోమా గ్రేడ్ 3ను నిర్ధారించింది. శస్త్రచికిత్స తర్వాత, మరొకసారి చేసిన మెదడు స్కాన్‌తో ఈ కణితి ఏర్పడిన అసాధారణ ప్రాంతం చాలా వరకూ కుంచించుకుపోయిందని చూపించింది. ఈ చిన్నారి తల వెనుక కణజాలంలో కొంత ద్రవాన్ని కూడా గమనించారు. రేడియేషన్ థెరపీని అందించడంలో ఖచ్చితత్వానికి ప్రసిద్ధి చెందిన అత్యాధునిక హాల్సియోన్ లీనియర్ యాక్సిలరేటర్‌ను ఉపయోగించి, వైద్య నిపుణుల బృందం మెదడు కాండం, ఆప్టిక్ నర్వ్, టెంపోరల్ లోబ్ వంటి పరిసర కీలక అవయవాలకు ప్రమాదం లేకుండా లేకుండా, ఈ రేడియేషన్ ప్రభావానికి బహిర్గతం కాకుండా కణితి ప్రాంతాన్ని సమర్థవంతంగా లక్ష్యంగా చేసుకుని చికిత్స అందించారు. సంభావ్య న్యూరోకాగ్నిటివ్, ఎదుగుదలపై ప్రభావాలను తగ్గించడానికి పిల్లల వయస్సును పరిగణనలోకి తీసుకుంటే ఈ వ్యూహాత్మక విధానం చాలా కీలకమైనది.

## నేడు డయల్ యువర్ డీఎం

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అవనిగడ్డ ఆర్.టి.సి డిపో నుండి డయల్ యువర్ డిఎం ప్రోగామ్ గురువారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ కె హనుమంతురావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ప్రజలు, ప్రయాణికులు తమ ప్రయాణ అవసరాలపై సూచనలు, సలహాలు ఫోన్ ద్వారా తెలియ చేయాలని హనుమంతురావు కోరారు. సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్ 9959225466 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

## ముత్తేవి సీతారాం మృతితో ఆధ్యాత్మిక శిఖరాన్ని కోల్పోయింది

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** పెద ముత్తేవి కృష్ణాశ్రమ గురుదేవులు ముత్తేవి సీతారాం పరమపద వార్త మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్‌ని నిశ్చేష్టుణ్ని చేసిందని బుద్ధప్రసాద్ అన్నారు. ఇటీవలె కొద్ది రోజుల క్రితం ఫోన్‌లో సంభాషించానని, దివిసీమ ఒక ఆధ్యాత్మిక శిఖరాన్ని కోల్పోయిందని, వారి ఆత్మశాంతికి ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు బుధవారం మండలి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత



**గన్నవరం, నవంబర్ 29, మేజర్ న్యూస్ :** విద్యుత్ లైన్లు మరమ్మతు నిమిత్తం గన్నవరం సెక్షన్ పరిధిలో.. 33/11కేవీ వీరప్పనేనిగూడెం సబ్ స్టేషన్ పరిధిలో న్యూ లైన్ ఎరెక్షన్ వర్క్, సబ్ స్టేషన్ మెయింటినెన్స్ వర్క్ నిమిత్తం ఈ రోజు ఉదయం 9 గంటల నుంచి 12:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీ సి పి డి సి ఎల్ గుణదల కార్యనిర్వాహక ఇంజనీర్ పి.హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ ఉండని ప్రాంతాలు వీరపనేనిగూడెం, తెంపల్లి, బల్లిపర్రు, మెట్లపల్లి, కండ్రిక, కొత్తగూడెం, చిక్కవరం, చింతగుంట, బిబి గూడెం, గొల్లనపల్లి, కొండపావులూరు, పురుషోత్తపట్నం, గోపర గూడెం, కట్టుబడిపాలెం, ముదిరాజు పాలెం ప్రాంతాలలో సరఫరా నిలిపి వేయబడును కావున గృహ వినియోదారులు, వ్యాపార వినియోగదారులు, వ్యవసాయ వినియోగదారులు, పరిశ్రమ వినియోగదారులు అందరూ సహకరించగలరని వారు కోరారు.

# సామాజిక బస్సు యాత్ర చేసే అర్హత వైసీపీకి లేదు




## బందరులో తుస్సుమన్న బస్సు యాత్ర గోబ్యాక్ అంటూ నినాదాలు, నల్ల బెలున్లు ఎగరవేసి నిరసన తెలిపిన తెలుగుదేశం నాయకులు

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** చేసిన పనులు చెప్పుకోకుండా జగన్ భజనే లక్ష్యంగా చేపడుతున్న వైసీపీ సామాజిక బస్సు యాత్ర తుస్సు యాత్ర అయ్యిందని తెలుగుదేశం పార్టీ నాయకులు నల్ల బెలున్లు ఎగరవేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ సామాజిక బస్సు యాత్ర చేసే అర్హత జగన్‌కు లేదని స్పష్టం చేశారు. బందరులో ఒక దళిత ఆశా వర్కర్ పై పేర్ని నాని వేధింపుల్ని తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడడం మర్చిపోలేదు బందరు ప్రజలు మర్చిపోలేదు అన్నారు. ఇది దళితులు, మైనార్టీ, బీసీలపై చేసే దండయాత్రే. దళితుడిని హత్య చేసిన అనంతబాబు జగన్‌కు ఆప్తుడు. బీసీ మైనార్టీల హంతకులు వైసీపీ నాయకులే అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసి మైనార్టీల సబ్ ప్లాన్ నిధులను 1.14 లక్షల కోట్లను జగన్ దారి మళ్లించారు అన్నారు. 14 లక్షల ఎకరాల అసైన్డ్ భూములు కాజేశారు. టీడీపీ ప్రభుత్వం చేపట్టిన 120 సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేశారు అని అన్నారు. దళిత ద్రోహి జగన్ అనే విషయం అందరికీ అర్థం అయింది" అని స్పష్టం చేసారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు లంకె నారాయణ ప్రసాద్, ఇలియాస్ పాషా, పలపాటి సుబ్రహ్మణ్యం, పిప్పల కాంతారావు, గోకుల్ శివ, తలారి రాంబాబు, దేవరపల్లి అనిత, పాలపర్తి పద్మజ, లంకి శెట్టి నీరజ, తిరుమని నారాయణ, అంగర శీను, ఈడే భాస్కర్, వాటపల్లి రమేష్, కాలేశా, అమీర్, రమేష్, ముంతా సుమన్, లలిత రాజు, మద్దల లక్ష్మీనాంచారమ్మ, కట్ట దుర్గ, యూసుఫ్, వడ్లమూడి సుబ్బారావు, రసూల్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బొండాడ గ్రూప్స్ అధినేత జన్మదిన వేడుకలు

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ప్రముఖ పారిశ్రామిక వేత్త దివిసీమ ముద్దు బిడ్డ బొండాడ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత, రెడ్ క్రాస్ సోసైటీ బంగారు పతక గ్రహీత బొండాడ రాఘవేంద్ర జన్మదిన వేడుకలను దివిసీమతో పాటు పలు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. అవనిగడ్డ రెడ్ క్రాస్ సోసైటీ చైర్మన్ వంగర శేషగిరిరావు, రెడ్ క్రాస్ సోసైటీ జీవిత కాల సభ్యులు, గరికిపాటి హరిప్రసాద్, కోడూరు శ్రీనివాసరావు ల ఆధ్వర్యంలో బుధవారం బొండాడ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నాగాయలంక, చల్లపల్లి పార్వతమ్మ తోటలోని ఆదరణ ఉద్ధాశ్రమం, బాపట్ల జిల్లా నగరం మండలంలోని అల్లపర్రులో అమ్మవడి ఆశ్రమం, ఏలూరు జిల్లా హనుమాన్ జంక్షన్‌లో గల ఆశా జ్యోతి ఆశ్రమాల్లో కేక్‌లు కట్ చేసి మిఠాయిలు పండ్లు పంచి పెట్టి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సోసైటీ జీవిత కాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఫైర్ స్టేషన్ స్థితిగతులు ఎలా ఉన్నాయి ?



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఫైర్ స్టేషన్ యొక్క స్థితిగతులను మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, ఫైర్ స్టేషన్ అధికారి పి.ఎస్.వి.వి ప్రసాద్‌ను అడిగి తెలుసుకున్నారు. బుధవారం మండల బుద్ధప్రసాద్ ఫైర్ స్టేషన్‌లో తనిఖీ చేసి ఫైర్ ఇంజన్ స్థితిగతులు, స్టేషన్ స్థితిగతులు, సిబ్బంది కొరత వంటి తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. రానున్న వేసవిలో అగ్ని ప్రమాదాల్లో ఎటువంటి విపత్కర పరిస్థితులైన ఎదుర్కోనేందుకు సిద్ధంగా ఉన్నారా అన్న మండలి ప్రశ్నకు సిబ్బంది కొంత కొరతగా ఉందని అయినప్పటికి అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్గిస్తూ శక్తి వంచన లేకుండా అగ్ని ప్రమాదాలను ఎదుర్కోనేందుకు సిద్ధంగా ఉన్నామని ఫైర్ అధికారి తెలిపారు.

## జనసేన ఇంచార్జ్ బండి రామకృష్ణ ఆర్థిక చేయుత



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ఇటీవల 50 వడివిజన్ లో ప్రమాదవశాత్తు గాయపడి చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించి జనసేన పార్టీ మచిలీపట్నం ఇంచార్జ్ బండి రామకృష్ణ బాధిత కుటుంబాలకు 15,000/- తచొప్పున రెండు కుటుంబాలకు 30,000వేల రూపాయలు ఆర్థిక సాయంతో పాటు నిత్యవసరాలు అందజేశారు. ఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూ 50 డివిజన్ ఇన్చార్జి రామి నాయుడు, డివిజన్ జనసైనికుల సహకారంతో రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబాలకు మా వంతు సహాయం అందించామని స్వచ్ఛంద సంస్థలు, మానవతావాదులు తమవంతు ఈ కుటుంబాలను ఆదుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గడ్డం రాజు, గళ్ల తిమోతి, వంపుగడవలచౌదరి, డివిజన్ ఇన్చార్జిలు జనసేన పార్టీ నాయకులు, 50 డివిజన్ 41 డివిజన్ జనసైనికులు పాల్గొన్నారు.

## బహిరంగ వేలం పాట



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మచిలీపట్నం, రాబర్ట్సన్‌లో వేంచేసియున్న శ్రీ రంగనాయక స్వామి వారి దేవస్థానమునకు చెందిన ముఖమండపము (ఓపెన్, క్లోస్డ్ మండపములు) పాత టేకు కలప దూలములు, పాత మద్రాసు టెర్రేస్ పై కప్పు తొలగించి తీసుకుపోవుటకు గాను బుధవారం ఉదయం 11.00లకు టెండర్ కమ్ బహిరంగ వేలం పాట నిర్వహించారు. సదరు వేలం పాటలో 85మంది డిపాజిట్లు చెల్లించగా 4 గురు వ్యక్తులు అనిశెట్టి ధనుంజయ రూ.12,30,000లకు హెచ్చుపాట పాడియుండగా వారి పేరున పాటను కొట్టివేయడమైనది. ఈ కార్యక్రమంలో శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థాన కార్యనిర్వహణాధికారి బి. సుబ్బారెడ్డి, విశ్రాంత కార్యనిర్వహణాధికారులు జక్కా ధర్మరాయుడు, భట్టిప్రోలు ఆంజనేయులు, సిద్ధంశెట్టి ఈశ్వరరావు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## ప్రసన్నాంజనేయస్వామి వారి దేవస్థానంలో సహస్ర దీపార్చన



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** వంతెన సెంటర్‌లో గల ప్రసన్నాంజనేయ స్వామి వారి ఆలయంలో సహస్ర దీపార్చన నిర్వహించారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకుని మంగళ వారం రాత్రి ప్రసన్నాంజనేయ స్వామి వారి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామి వారికి ఉదయం ప్రత్యేక పూజలు, అర్చనలు, సింధూరార్చన, 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. సాయంత్రం స్వామి వారికి ప్రత్యేక పూజలు అనంతరం స్వామి వారిని విశేషంగా అలంకరించి సహస్ర దీపార్చన నిర్వహించగా ఓం, శివలింగం, శంఖుచక్రాలు, నామాలతో పలు ఆకృతులలో దీపాలంకరణ చేశారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## గుడివాక కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పరామర్శ



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** గుడివాక వాసుదేవరావు కుటుంబ సభ్యులను శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు పరామర్శించారు. మండల పరిధిలోని వేకనూరు గ్రామానికి చెందిన గుడివాక వాసుదేవారావు తల్లి నాగులమ్మ ఇటివల మరణించగా బుధవారం వారి కుటుంబ సభ్యులను సింహాద్రి రమేష్ బాబు పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి నాగులమ్మ చిత్రపటానికి నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ కన్వీనర్ తుంగల వేణుగోపాలకృష్ణ, గుండాబత్తిన కుటుంబరావు లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఆన్‌జాబ్ ట్రైనింగ్ ఎంతో ఉపయోగకరం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఆన్‌జాబ్ ట్రైనింగ్ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని తహశీల్దార్ ఎల్ శివరామకృష్ణ అన్నారు. బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఎ అండ్ టి, సి.ఇ.టి లలో శిక్షణ ఇవ్వనున్నట్లు,ఈ శిక్షణ వల్ల విద్యార్థులకు ఉపయోగాలను వివరించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఒకేషనల్ కోర్సు మొదటి, రెండవ సంవత్సరం విద్యార్థులకు ఏ అండ్ టి ట్రైనింగ్, ఎస్.టి.ఓ., ఎం.డి.ఓ., రెవెన్యూ కార్యాలయాల్లో ప్రిన్సిపల్ దుర్గా రమేష్ ఆధ్వర్యంలో 31 రోజుల పాటు పలు అంశాలపై ఈ కార్యాలయాల్లో ట్రైనింగ్ ఇవ్వనున్నట్లు కో ఆర్డినేటర్లుగా ఏ అండ్ టి గ్రూప్‌కు అన్నపరెడ్డి శ్రీనివాసరావు, దుద్దు కృష్ణారావు, సివిల్ ఇంజనీరింగ్ టెక్నాలజీ గ్రూపుకు సంబంధించి సిగ్గం దిలీప్ కుమార్, రవి శంకర్ లు పర్యవేక్షణలో జరుగుతున్నట్లు చెప్పారు.

## ఏపీకి పొంచి ఉన్న సూపర్ సైక్లోన్

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** బంగాళాఖాతంలో మరో ఉపరితల ఆవర్తనం ఏర్పడటంతో అండమాన్ నికోబార్ ద్వీప సముదాయం- థాయిలాండ్ దక్షిణ ప్రాంతం గగన తలంపై ఏర్పడిన ఈ ఉపరితల ఆవర్తనం రానున్న 24 గంటలలో అల్పపీడనంగా మారుతుందని భారత వాతావరణ కేంద్రం తెలిపింది. క్రమంగా ఇది తుఫాన్‌గా మారడానికి అనుకూల పరిస్థితులు నెలకొని ఉన్నాయని డిసెంబర్ 1 వ తేది నాటికి తుఫాన్‌గా ఆవిర్భవిస్తుందని ఐ.ఎం.డి అంచనా వేస్తుంది. క్రమంగా అండమాన్ నికోబార్ ద్వీపానికి పశ్చిమ వాయువ దిశగా కదులుతుందని, డిసెంబర్ 4 లేక 5 తేదిలలో ఏపి తీరానికి సమీపిస్తుందని, దీని ప్రభావంతో డిసెంబర్ 1 వ తేది నుండి ఏపి తో సహా తెలంగాణాలోని పలు జిల్లాల్లో విస్తృతంగా వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఈ తుఫాన్‌కు మిచౌంగ్ అనే పేరు సూచించారు. ఈ ఏడాదిలో బంగాళాఖాతంలో ఏర్పడబోయే 4 వ తుఫాను అవుతుందని, హిందు మహా సముద్రంలో ఇప్పటి వరకు 6 తుఫానులు ఏర్పడ్డాయన్నారు. హైదరాబాద్ సహా తెలంగాణా ఉత్తర ప్రాంతాల్లో ఆంధ్రరాష్ట్ర వ్యాప్తంగా అన్నీ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుండి మోస్తారు వర్షపాతం నమోదు అవుతుందన్నారు.



## అక్రమ ఇసుక రవాణాలను వెంటనే అరికట్టాలి

నందిగామ, నవంబర్ 28, మేజర్ న్యూస్: పట్టణం లోని రెవెన్యూ డివిజనల్ వారి కార్యాలయంలో బుధవారం నందిగామ నియోజకవర్గంలో అధికార పార్టీ నేతలు జరుపుతున్నటువంటి అనధికారిక అక్రమ ఇసుక రవాణాలను వెంటనే నిలుపుదల చేయాలని తెదేపా నేతల బృందంతో కలిసి ఆర్డీఓ కి వినతిపత్రం మాజీ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య అందజేశారు. ఈ సందర్భంగా ఎన్నిసార్లు చెబుతున్నా అధికారులలో చలనం లేదు. ఇసుక బకాసురులు రాత్రికి రాత్రులు ఇసుకను పక్క రాష్ట్రాలకు తరలిస్తున్నారు. ప్రకృతి సంపదను అధికార పార్టీ నేతలు వారి ఆదాయ వనరుగా చేసుకున్నారు. అధికార పార్టీ నేతలకు ప్రభుత్వ అధికారులు తొత్తులుగా వ్యవహరిస్తూ వారికి కొమ్ము కాస్తున్నారు.పలుమార్లు అక్రమ ఇసుక రవాణాపై ఫిర్యాదు చేసిన చర్యలు లేకపోగా తిరిగి మా పైనే కేసులు కడుతున్నారు. వెంటనే అధికారులు అక్రమ ఇసుక రవాణా పై స్పందించి ఇసుక బకాసురులపై చర్యలు తీసుకోవాలి లేని పక్షంలో మా పోరాట ఉద్యమం తీవ్ర రూపం దాలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ భవిష్యత్తుకు గ్యారెంటీ బాండ్లు పంపిణీ



నందిగామ, నవంబర్ 29, మేజర్ న్యూస్ : మండలం లోని అంబారుపేట గ్రామంలో నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, పార్టీ నేతల, కార్యకర్తల నేతృత్వంలో మహాత్మా జ్యోతి బా పూలే వర్ధంతి కార్యక్రమములో పాల్గొని భవిష్యత్తుకు గ్యారెంటీ బాండ్లు మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ వెనుకబడిన కులాల అభ్యున్నతి కోసం అవిశ్రాంతంగా కృషి చేసిన మహనీయులు మహాత్మ జ్యోతిబా పూలే అన్నారు.సామాజిక ఉద్యమకారులు, మార్గదర్శి మహాత్మా జ్యోతిబా పులే వర్ధంతి సందర్భంగా వారికి ఘనంగా నివాళులు అర్పిస్తూ వారి ఆశయ సాధన కోసం పునరంకితం అవుదాంఅశేష జనవాహినిమధ్య లోకేష్ బాబు యువగళం రాజోలులో నిన్న మళ్ళీ మొదలైంది.వైసిపి ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసింది కుటుంబానికి ఎంత లబ్ది కలుగుతుందో చంద్రబాబు హామీ పత్రాన్ని ముందే ఇస్తున్నారు.భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని బూత్ లెవల్ లోకి తీసుకువెళ్లి ప్రతి ఒక్కరికి వివరించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది అన్నారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరాంకీ వీరాస్వామిన్, ప్రధాన కార్యదర్శి తోట నాగమల్లేశ్వరరావు(బుజ్జి) గ్రామ పార్టీ అధ్యక్షులు బలిపోగు ప్రశాంత్,యూనిట్ ఇంచార్జ్ మంచాల మాధవ, బలిపోగు విజయ్, పావులూరి వేణు, టంగుటూరి కామేశ్వరరావు,తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెయిట్ లిఫ్టింగ్‌లో రాష్ట్ర స్థాయి గోల్డ్ మెడల్



నందిగామ, నవంబర్ 29, మేజర్ న్యూస్: రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ లో కెవిఆర్ కాలేజ్ క్రీడాకారుడు తరుణ్ ఆదిత్య కుగోల్డ్ మెడల్ ఆంధ్ర ప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆంధ్ర ప్రదేశ్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలు కర్నూల్లోని జడ్పీహెచ్ఎస్ మిలటరీ కాలనీలో ఈనెల 23 నుండి 25 వరకు నిర్వహించారు.ఈ పోటీల్లో నందిగామ కె.వి.ఆర్ కాలేజ్ వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారుడు రాష్ట్ర స్థాయిలో జరిగిన ఈ పోటీల్లో 73 కేజీల విభాగంలో గోల్డ్ మెడలు సాధించాడు తరుణ ఆదిత్యను కాలేజ్ ప్రెసిడెంట్ బాబురావు సెక్రటరీ వాసిరెడ్డి గోపాలకృష్ణమూర్తి ప్రిన్సిపల్ డాక్టర్ పులగం రాయప్ప, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ వాసిరెడ్డి నాగేశ్వరావు, గేమ్సుమిటీ సభ్యులు అభినందనలు తెలియజేశారు.

# సామాజిక సాధికార యాత్ర

**పేదల ఆకలి తీరుస్తున్న జగనన్న**

**అన్ని వర్గాలకూ అధికారం కట్టబెట్టిన సీఎం జగన్**

**మంత్రి ధర్మాన ప్రసాదరావు**

**వెనుకబడిన వర్గాలను గుండెల్లో పెట్టుకున్న జగనన్న**

**ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్**

**మైనార్టీల ఆత్మబంధువుగా మారిన జగనన్న**

**ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్**



మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : వెనుకబడిన వర్గాల జై జగన్ నినాదాలతో మచిలీపట్నం మార్మోగింది. మచిలీపట్నంలో సామాజిక సాధికారత వెల్లివిరిసింది. వేలాది మంది జనసందోహం మధ్య బలహీనవర్గాల నేతలకు ఆత్మీయ స్వాగతం లభించింది. సామాజిక సాధికార యాత్రతో బందరు రోడ్లన్నీ కిక్కిరిశాయి. జగనన్న అండతో తాము సాధించిన రాజకీయ, ఆర్థిక, సామాజిక సాధికారతను బడుగువర్గాల నేతలు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ధర్మాన ప్రసాదరావు, ఎంపీ ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, ఎమ్మెల్యేలు పేర్ని నాని, కైలే అనిల్‌కుమార్, అనిల్ కుమార్ యాదవ్, హాఫీజ్ ఖాన్, ఎమ్మెల్సీలు మర్రి రాజశేఖర్, పోతుల సునీత, జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక తదితరులు పాల్గొన్నారు. మంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ ఇంతకాలంగా అభివృద్ధికి నోచుకోని కుటుంబాలు మన ప్రభుత్వంలో హాయిగా జీవించేలా భవిష్యత్‌పై ఆశలు కల్పించిన సీఎం జగన్ అని అన్నారు. అన్ని వర్గాలకూ అధికారం కట్టబెట్టడం మొదలు పెట్టిన సీఎం జగన్ అని, గత ప్రభుత్వంలో ముస్లింలకు, గిరిజనులకు మంత్రి పదవులు ఇవ్వలేదు. వాళ్ళ మనుషులు కాదా అని ప్రశ్నించారు. కుటుంబ గౌరవాన్ని కాపాడే బాధ్యత ఇంటి ఇల్లాలిదే అని భావించిన సీఎం జగన్ అన్ని సంక్షేమ కార్యక్రమాలకూ ఇంటి ఇల్లాలినే యజమానిగా చేశారు అన్నారు. పేదల ఆకలి తీర్చి, కన్నీరు తుడిస్తే చంద్రబాబు ఈ డబ్బంతా వృథా అంటున్నారని, వీరిని ముందుకు తీసుకెళ్తున్న నాయకుడు సీఎం జగన్ మనకు దొరికాడు. ఎవరిని ఆదరిస్తాం ఆలోచించాలి అని అన్నారు. ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ బీసీలను గుండెల్లో పెట్టుకున్న జగనన్న అని అన్నారు. మంత్రి పదవులు, రాజ్యసభ సభ్యుల దగ్గర నుంచి అన్ని పదవులలో 50 శాతానికిపైగా ఇచ్చారు. బీసీలకు మంత్రిపదవులిస్తే ఆ పదవులను జీరోలుగా చెబుతున్న టీడీపీ నేతలు అని సున్నాల పక్కన ఒకటి నుంచి కోటి దాకా విలువతెచ్చిన నాయకుడు జగనన్న అన్నారు. వెయ్యి మందికో, 10 వేల మందికో ఇస్త్రీ పెట్టెలు, కత్తెర్లు ఇచ్చి చేతులు దులుపుకున్న టీడీపీ, వైయస్సార్ చేయూత ద్వారా రూ.18 వేలు చొప్పున ఏటా 50 లక్షల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు మేలు చేస్తున్న జగనన్న అన్నారు. నేను మీకు మంచి చేస్తేనే ఓటు వేయాలని చెప్పే దమ్మున్న నాయకుడు జగనన్న మాత్రమే అని అన్నారు. ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ మాట్లాడుతూ మైనార్టీల బాగోగులు చంద్రబాబు చూసుకోలేదు. వైయస్సార్ సీఎం అయిన తర్వాత ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ ఇచ్చారన్నారు. ఈరోజు మైనార్టీల పిల్లలు మచిలీపట్నం నుంచి ఆస్ట్రేలియా, దుబాయ్ దాకా వెళ్లి కోటీశ్వరులయ్యారు. అందుకు కారణం వైయస్సార్ అని అన్నారు. చంద్రబాబు సీఎం అయ్యాక మైనారిటీలకు మంత్రి కూడా ఇవ్వలేదు. కానీ జగనన్న వచ్చిన తర్వాత నేడు బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలకు పదవులిచ్చారు. సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయం గా బలోపేతం చేసే నాయకుడు మన జగనన్న అని అన్నారు. మైనార్టీలకు నలుగురు ఎమ్మెల్యేలు, నలుగురు ఎమ్మెల్సీలు ఇచ్చిన జగనన్న. రూ.26 వేల కోట్లు ఒక్క మైనార్టీ సామాజిక వర్గానికే ఇచ్చిన ఘనత జగనన్నది. మచిలీపట్నానికి పోర్టు, ఫిషింగ్ హార్బర్‌తో ఈ ప్రాంతంలో ఉపాధి వచ్చిందన్నారు.





# ఇంటి వద్దే నిత్యావసర సరుకులు





(మొదటిపేజీ తరువాయి)

పరిధిలో 5 నుండి 10 పంపిణీకి అనువుగా ఉండే ప్రదేశములను గుర్తించాలన్నారు. గుర్తించిన ప్రదేశాలలో పంపిణీ జరిగే విషయాన్ని ముందుగా వాలంటీర్ల ద్వారా కార్డుదారులకు తెలియజేయాలన్నారు.

యండియు ఆపరేటర్లు కార్డుదారులకు సరుకులను నిర్ణీత సమయములో ఖచ్చితమైన తూకం తో పం పిణీ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్డుదారులకు ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తున్న పోషక విలువలతో కూడిన సార్టెక్స్, పోర్ట్ ఫైడ్ బియ్యం ప్రాముఖ్యత వివరించి, సంబంధిత బియ్యం వాడకం వలన పౌష్టిక విలువలు పెరగడం, ముఖ్యంగా షుగర్ వ్యాధి గ్రస్తులకు షుగర్ అదుపులో ఉండేలా ఉపయోగ పడుతుందనే విషయాన్ని తెలపాలన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీలో యండియు ఆపరేటర్ల పై కార్డుదారుల నుండి ఫిర్యాదులు వస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్ హెచ్చరించారు. ఈ సమావేశంలో డిఎస్‌వో జి. మోహన్‌బాబు, ఎఎస్‌వో ధనుంజయరెడ్డి, పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహశీల్దార్లు ఎస్‌పి షాపు డీలర్లు, యండియు ఆపరేటర్లు ఉన్నారు.

# 500 మంది వృద్ధులకు చీరల పంపిణీ





## మహంతి ట్రస్ట్ సేవలు స్ఫూర్తిదాయకం

## సౌత్ జోన్ ఏసీపీ డాక్టర్ బి. రవికిరణ్



**విజయవాడ మేజర్ న్యూస్ :** మనం చేసే పనిలో చిత్తశుద్ధి ఉంటే.. తల్లి దండ్రుల ఆశీస్సులు ఉంటాయని, మామ్ ట్రస్ట్ సేవలు మరింతగా దినా దినాభివృద్ధి చెందడంలో సందేహం లేదని విజయవాడ సౌత్ జోన్ ఏసీపీ డాక్టర్ బి. రవికిరణ్ పేర్కొన్నారు. బుధవారం సీతారాంపురం మైసూరు కేఫ్ సెంటర్ లో మహంతి అప్పల నర్సయ్య మహలక్ష్మీ ట్రస్ట్ 7వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని ట్రస్ట్ ఛైర్మన్ వాసుదేవరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విజయవాడ సౌత్ జోన్ ఏసీపి డాక్టర్ బి. రవికిరణ్ హాజరై 500 మంది వృద్ధులకు, మున్సిపల్ కార్మికులకు చీరలను పంపిణీ చేశారు. అదేవిధంగా ఒక వికలాంగునికి ట్రైసైకిల్ ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతటి ఉన్నతస్థానంలో నిలిచిన తల్లిదండ్రుల రుణం తీర్చుకోవడమనేది గొప్ప విషయమన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను మహంతి వాసు నిర్వహిస్తూ పేదలకు మరింత తోడ్పాటునందించాలన్నారు. అనంతరం మహంతి వాసుదేరావు మాట్లాడుతూ నాకు జన్మనిచ్చిన నా తల్లి మహలక్ష్మీ గోంతు క్యాన్సర్ తో అనేక నెలలు ఎంతో ఇబ్బంది పడిందని, ఆ బాధలు ఎవ్వరికి ఎదరవ్వదనే ఈ ట్రస్ట్ ను ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో జె.ఆర్ జ్యూయలరీ అధినేత దినేష్ జైన్, ఆర్. ఎస్ జ్యూయలరీ అధినేత శ్రీకాంత్ జైన్, ప్రముఖ వ్యాపారవేత్తలు మీసాల రామకృష్ణ, పిన్నింటి గణేష్ కుమార్, ట్రస్ట్ సభ్యులు వెంకట గౌతమి, దాలి నాయుడు, దూండి రామ్ ప్రసాద్, తేజేష్, వి. పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 21న రసాయన విపత్తు మాక్‌డ్రిల్



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** జిల్లాలో పరిశ్రమల్లో భద్రతకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నామని, ముఖ్యంగా రసాయన పరిశ్రమలలో ప్రమాదాలు జరగకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకునేలా అధికారులను అప్రమత్తం చేస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు డిజస్టర్ మేనేజ్ మెంట్ ఉన్నతాధికారులకు వివరించారు. రసాయన విపత్తు సంభవిస్తే నష్టాన్ని పూర్తిస్థాయిలో తగ్గించేందుకు అనుసరించాల్సిన ప్రణాళిక అమలును పరీక్షించేందుకు జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ (ఎన్‌డీఎంఏ), ఏపీ రాష్ట్ర విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ ( ఏపీఎస్‌డీఎంఏ) నిర్వహించనున్న మాక్‌డ్రిల్ సన్నద్ధతపై ఆయా సంస్థల ఉన్నతాధికారులు బుధవారం 11 జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులు రసాయన పరిశ్రమల యాజమాన్యాలు తదితరులతో వర్చువల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమన్వయ సమావేశానికి కలెక్టర్ డిల్లీరావు, పరిశ్రమలు, విపత్తు నిర్వహణ, రెవెన్యూ, వైద్యం, పోలీస్, మునిసిపల్, సమాచార, పౌర సంబంధాలు తదితర శాఖల అధికారులు హాజరయ్యారు. మాక్‌డ్రిల్ నిర్వహణపై కేంద్ర, రాష్ట్ర విపత్తు నిర్వహణ అధికారులు మార్గనిర్దేశనం చేసిన అనంతరం కలెక్టర్ డిల్లీరావు జిల్లాకు చెందిన వివిధ శాఖల అధికారులతో మాట్లాడుతూ డిసెంబర్ 21న మాక్‌డ్రిల్ జరగనుందని, దీనికోసం బుధవారం ఓరియెంటేషన్, సమన్వయ సమావేశం జరిగిందని, డిసెంబర్ 19న టేబుల్‌టాప్ ఎక్సర్‌సైజ్ జరగనుందని వెల్లడించారు. రసాయన విపత్తు జరిగిన స్వల్ప సమయంలోనే భారీ నష్టం జరిగేందుకు అవకాశముంటుందని, అందువల్ల పటిష్టమైన విపత్తు నిర్వహణ ప్రణాళికతో సిద్ధంగా ఉండాల్సిన అవసరముందన్నారు. ఈ క్రమంలో డిసెంబర్ 21న రాష్ట్రస్థాయి మాక్‌డ్రిల్ జరగనుందని, ఇందులో భాగంగా ఎన్‌టీఆర్ జిల్లాలో ఇబ్రహీంపట్నం మండలం, కొండపల్లిలోని ఆర్చ్ లేబొరేటరీలో మాక్‌డ్రిల్ నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ఇందుకోసం ఆఫ్‌సైట్, ఆన్‌సైట్ ఏర్పాట్లు చేయాలని అధికారులను కలెక్టర్ ఎస్.డిల్లీరావు ఆదేశించారు.

ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ అదితి సింగ్, డిఆర్‌వో. ఎస్. వి. నాగేశ్వరరావు, డియంఅండ్‌హెచ్‌వో యం. సుహాసిని, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సుధాకర్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇఇ శ్రీనివాస్, పంచాయితీరాజ్ ఎస్ఇ కె. వెంకటేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

## డిసెంబర్ 2,3 తేదిలలో స్పెషల్ క్యాంపెయిన్



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** డిసెంబర్ 2,3 తేదిలలో స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నామని, సంక్షిప్త ఓటర్ల జాబితాకు సంబంధించి నమోదవుతున్న అభ్యంతరాలు, క్లయిమ్స్‌లను పెండింగ్ లేకుండా పరిష్కరిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీ రావు అన్నారు. ప్రతివారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించే సమావేశంలో భాగంగా బుధవారం జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు కలెక్టరేట్లో ఓటర్ల జాబితాపై జరుగుతున్న వివిధ ప్రక్రియలను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు డిసెంబర్ 2,3 తేదీలలో స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నామని, ఆ తేదీలలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు బిఎల్‌వోలు ఆయా పోలింగ్ బూత్‌లలో అందుబాటులో ఉంటారన్నారు. ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేసిన నాటి నుండి డిసెంబర్ 9వ తేదీ వరకు అభ్యంతరాలు, క్లయిమ్స్, కొత్త ఓటర్ల నమోదుకు సంబంధించి ఫారం 6,7,8 దరఖాస్తులను స్వీకరిస్తున్నామన్నారు. ఆన్‌లైన్, అఫ్ లైన్‌లలో నమోదవుతున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామన్నారు. డిసెంబర్ 26వ తేదీ నాటికీ పెండింగ్ లేకుండా అన్ని దరఖాస్తులను పరిష్కరించాలనే ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పరిష్కారం పై చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలోని ఏడు నియోజకవర్గాలలో ఫారం 6కు సంబంధించి నేటి వరకు ఆఫ్లైన్, ఆన్లైన్ లలో 17,034 దరఖాస్తులు రాగా వాటిని క్షేత్రస్థాయిలో విచారించి అంగీకరించిన 10,764 దరఖాస్తులను, ఫారం 7కు సంబంధించి 24,126 దరఖాస్తులు రాగా వాటిలో 19,071 దరఖాస్తులను, ఫారం 8 లో 45,707దరఖాస్తులు రాగా వాటిలో 35,110 దరఖాస్తులను ఈ-రోల్ లో అప్డేట్ చేశామని మిగిలిన దరఖాస్తులు నిర్దేశించిన గడువులోగా పరిష్కరిస్తున్నామన్నారు. ప్రతీ రోజు టెలి, వీడియోకాన్ఫరెన్స్ ద్వారా ఇఆర్‌వో, ఎఇఆర్‌వో, బిఎల్‌వోలతో ధరఖాస్తుల పరిష్కారం పై సమీక్షిస్తూన్నామన్నారు. ప్రతి దరఖాస్తును బిఎల్‌ఓలు, ఏఈఆర్వో లు, ఈఆర్వోలు క్షేత్రస్థాయిలో వాస్తవాలను పరిశీలించి విచారణ చేస్తున్నారని కలెక్టర్ డిల్లీరావు రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. సమావేశంలో పలు పార్టీల ప్రతినిధులు, అధికారులు ఉన్నారు.



### ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో

## ఉచిత గుండె వైద్య పరీక్షలు

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్, ఆధ్వర్యంలో మెప్మా, విజయవాడ నగరపాలక సంస్థ సహకారంతో వన్ టౌన్, న్యూ జైన్ టెంపుల్ ఎదురుగా ఉన్న ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ బ్రాంచ్‌లో సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలకు ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించారు. ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ గుండె వైద్య నిపుణురాలు డాక్టర్. షేక్ షహనాజ్ శిబిరానికి హాజరయిన మహిళలకు ఈ.సీ.జీ, గుండె స్కానింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్.షహనాజ్ మాట్లాడుతూ మహిళల్లో కూడా గుండె జబ్బులు సంఖ్య పెరుగుతుందని కాబట్టి గుండె జబ్బుల పట్ల అవగాహన పెంచుకొని అప్రమత్తంగా ఉండాలని వీలైనంతవరకు రక్తపోటు, మధుమేహం, కొలెస్ట్రాల్ పరీక్షలు నిర్వహించుకుంటూ వాటిని అదుపులో ఉంచుకోవాలని అధునాతన వైద్య పరీక్షల ద్వారా దాగి ఉన్న గుండె జబ్బులను కనుగొనే టెక్నాలజీ అందుబాటులోనికి వచ్చిందని బి.పి,షుగర్, వంశ పారంపర్యంగా గుండె జబ్బులు ఉన్నవారు ఆ పరీక్ష చేయించుకోవడం ద్వారా దాగినున్న గుండె జబ్బును ముందే గుర్తించి వైద్యం చేయించుకోవచ్చని సూచించారు. ఈ గుండె వైద్య శిబిరానికి ముఖ్య అతిధి గా హాజరైన విజయవాడ నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ కె.శకుంతల మాట్లాడుతూ పేద మహిళలకు ఉచితంగా ఖరీదైన వైద్యాన్ని అందిస్తున్నందుకు ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్.పోతీనేని రమేష్ బాబు, హాస్పిటల్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సీడీవో దుర్గాప్రసాద్, మెప్మా టీఈ డా.ఫణి కుమార్, డీఎంసీ మహా లక్ష్మీ, సోషల్ వర్కర్ తేజస్వర్, రాజేష్, నాగమణి, రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు. ఈ శిబిరంలో 32 మందికి ఉచితంగా గుండె వైద్య పరీక్షలు నిర్వహించామని ఈ కార్యక్రమానికి సహకరించిన నగర పాలక సంస్థ అధికారులకు ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ మేనేజర్ దుర్గా ప్రకాష్ అభినందనలు తెలియచేశారు.

## స్వచ్ఛత ఉద్యమి యోజన

### క్లీనింగ్ యంత్రాలను ప్రారంభించిన కలెక్టర్ డిల్లీరావు




**విజయవాడ మేజర్ న్యూస్ :** స్వచ్ఛత ఉద్యమి యోజన పథకం కింద స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా ఎంపిక చేయబడి జిల్లాలోని లబ్ధిదారులకు పంపిణీ చేసే 20 మురుగు శుద్ధి వాహనములను (వాక్యూమ్ సక్షన్ బేసిడ్ డిస్లడ్జింగ్ వేహికల్స్) బుధవారం కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మురుగునీరు, చెత్త నిర్మూలనకు మురుగుశుద్ధి వాహనాలను రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. స్వచ్ఛత ఉద్యమి యోజనలో భాగంగా ఎన్ఎస్‌కెఎఫ్‌డిసి ఆర్థిక సహాయంతో రాష్ట్ర షెడ్యూలు కులాల ఆర్థిక సంస్థ వారు స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ ద్వారా ఎంపిక చేయబడిన లబ్దిదారులకు 3 వేల లీటర్ల కెపాసిటీ గల డిస్లడ్జింగ్ మురుగుశుద్ధి వాహనాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించిన రాష్ట్ర ప్రభుత్వం మురుగునీరు, చెత్తనిర్మూలన వాహనాలను అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. వాహనం విలువ రూ. 31.67 లక్షలు కాగా ఇందులో సబ్సిడీ కింద రూ. 15.06 లక్షలు, ఎన్ఎస్‌కెఎఫ్‌డిసి రుణం కింద రూ. 16.61 లక్షలు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మాల వెల్ఫేర్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పరేషన్ లిమిటెడ్ డైరెక్టర్ ఎన్. రవికుమార్, ఎస్సీ కార్పోరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చంద్రలీల ఉన్నారు.

# జ్యూయలరీ పార్క్‌లో మౌలిక వసతుల ఆధునీకరణ ప్రారంభం




వీరవసేని గూడెంలో ఇండస్ట్రియల్ పార్క్ మౌలిక వసతుల ఫేజ్ 3 పనులకు శంకుస్థాపన శిలాఫలకాలను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** కృష్ణాజిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధిపరి చేందుకు అన్ని విధాల కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అన్నారు. కృష్ణాజిల్లాలో ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (ఏపీ ఐఐసీ) ఆధ్వర్యంలో రూ.8.17 కోట్ల వ్యయంతో (భారత ప్రభుత్వం 5.07 కోట్లు, ఏపీఐఐసీ 3.10 కోట్లు) మచిలీపట్నం మండలం పోతేపల్లి గ్రామంలో జ్యూయలరీ పార్క్‌లో మౌలిక వసతులు ఆధునీకరణ పనులు ప్రారంభోత్సవం, గన్నవరం మండలం వీరపనేనిగూడెం గ్రామంలో రు.14.70 కోట్ల వ్యయం తో (భారత ప్రభుత్వం రు.10.29 కోట్లు, ఏపీఐఐసీ 4.41 కోట్లు) ఇండ స్ట్రియల్ పార్క్ ఫేజ్ 3 మౌలిక వసతుల అభివృద్ధి పనుల శంకుస్థాపన రాష్ట్ర ముఖ్యమంత్రి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి వర్చువల్ గా నిర్వ హించగా, ఈ కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్ జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన శిలాఫ లకాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పరిశ్రమలు నెలకొల్పేందుకు ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ ఎమ్మె న్ నాగిరెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ జన్ను రాఘవరావు, డి ఆర్ ఓ పెద్ది రోజా, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సీతారాం, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ఆర్. వెంకట్రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ సిలార్ దాదా, జువెలరీ పార్క్ ప్రతినిధులు జితేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# గోల్డ్ మెడలిస్ట్‌కు ఘన సన్మానం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఆర్చరీ పోటీలలో విజేతను ఘనంగా సన్మానిం చారు. ఎస్.వి.ఎల్ విద్యా సంస్థలో ఇంటర్ మొదటి సంవత్సరం ఎం.పి.సి చదువుతున్న అంద్రాజు టెండుల్కర్ బసవయ్య ఆర్చరీ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన సందర్భంగా బుధవారం విద్యా సంస్థల సిసి దుట్టా ఉమామహే శ్వరరావు ఆధ్వర్యంలో ఎం.ఎల్.ఎ సింహాద్రి ఘనంగా సత్కరించారు. ఈ నెల 25 నుండి 27 వ తేది వరకు మాన్యంజిల్లా, పార్వతి పురంలో జరిగిన స్టేట్ మిట్ అండర్ 19 ఆర్చరీ పోటీలలో అంద్రాజు టెండుల్కర్ బసవయ్య స్టేట్ ఫస్ట్‌లో విజయం సాధించి గోల్డ్ మెడల్ కైవసం చేసుకున్నట్లు దుట్టా ఉమా మహేశ్వరరావు చెప్పారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో శాసనసభ్యులు సింహాద్రి రమేష్‌బాబు ముఖ్య అతిధిగా పాల్గొని క్రీడలలో దివిసీమ యువత సత్తాచాటి జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని దివిసీమ పేరును నలుదిశల వ్యాపింప చేయాలని క్రీడలకు కావలసిన విధంగా దోహ దపడేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో పాటు అనేక సంస్థలు ముందు ఉన్నాయని ఎస్.వి.ఎల్ కళాశాల విద్యార్థి స్టేట్‌లో మొదటి స్థానం సాధించి గోల్డ్‌మెడల్ కైవసం చేసుకోవడం శుభపరిణామం అన్నారు. ఈ సందర్భంగా విద్యా సంస్థల సిసి, ప్రిన్సిపల్ నాగేశ్వరరావు, బసవయ్యకు తర్ఫీదు ఇచ్చిన పిడి నారాయణలను సింహాద్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని బసవయ్యను అభినందించారు. ఈ సందర్భంగా బసవయ్యను సింహాద్రి దుసాలువా, పూల మాలలతో ఘనంగా సత్కరించి బసవయ్యతో పాటు వారి తల్లిదండ్రులను, తర్ఫీదు ఇచ్చిన నారాయణను అభినందించారు.

# ఓటు ఒక ఆయుధం... ఓటే మనకు ఆధారం



## మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**నందిగామ, నవంబర్ 29, మేజర్ న్యూస్:** పట్టణ శివారు పల్లగిరి నరసింహారావు తోటలో బుధవారం క్లస్టర్ యూనిట్ ఇన్చార్జులు, పోలింగ్ బూత్ కన్వీనర్లు, సమన్వయ కమిటీ సభ్యులు, తెదేపా నేతలతో మాజీ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ ఎన్ని కల సమయం ఆసన్నమవుతోంది. ఎన్నికల సంగ్రా మానికి అందరూ సంసిద్ధంగా ఉండాలి. అధికారాన్ని అడ్డుపెట్టి ఓట్లను తప్పుడు తడకలు చేయడానికి జగన్ రెడ్డి చేయని ప్రయత్నాలు లేవు.ఒక్క ఛాన్స్ మా యగాళ్లు గ్రామాలలో/వార్డులలో దొంగ ఓట్లు సృష్టిం చే కార్యక్రమంలో నిమగ్నమై ఉన్నారు.ఈ సమ యంలో నిర్దిష్టత వీడి ఓట్ల పరిశీలన వాటి అభ్యర్థన లపై ప్రతి ఒక్క బూత్ కన్వీనర్ దృష్టి పెట్టాలి.జీరో డోర్ నెంబర్, చేర్పులు తొలగింపులపై డిసెంబర్ 2,3 తారీకు లలో పోలింగ్ బూత్ అధికారులు పోలింగ్ బూత్ కార్యా లయాల్లో అందుబాటులో ఉంటారు.క్లస్టర్ యూనిట్ ఇన్చార్జిలు, పోలింగ్ బూత్ కన్వీనర్లు సమన్వయంతో చురుకుగా పనిచేసు కుంటూ పోవాలి. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం ప్రతి ఇంటికి తీసుకువెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ కోట వీరబాబు,వివిధ హోదాల్లో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# నున్నలో రూ.100 కోట్లతో విద్యుత్ వాహనాల పరిశ్రమ ఏర్పాటు

**విజయవాడ రూరల్, మేజర్ న్యూస్ :** రూరల్ మండల పరిధి నున్న గ్రామం లో రూ.100 కోట్లతో విద్యుత్ వాహనాల పరిశ్రమ ఏర్పాటుకు మంగళ వారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పర్చువల్గా శంకుస్థాపన చేయడం అభినందనీయమని బుధవారం జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం అవేరా సంస్థ చేస్తున్న వార్షిక స్కూటర్ల ఉత్పత్తి 25 వేల నుంచి లక్షకు పెరుగుతుందని,తద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 2 వేల మందికి పైగా ఉద్యోగావకాశాలు లభించ నున్నాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### కొత్తపేట, రామకోటిపురం ప్రాంతాలకు

# తీరనున్న మంచినీటి కొరత



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అవనిగడ్డ శివారు కొత్తపేట రామకోటిపురం గ్రామాలకు మంచినీటి కొరత తీరనుందని శాసన సభ్యులు సింహాద్రి రమేష్ బాబు అన్నారు. బుధవారం అవనిగడ్డ లా కులకు ఎదురుగా నూత నంగా మండల ప్రజాప రిషత్ 5 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన పంప్‌హౌస్‌ను ఎం.ఎల్.ఎ సింహాద్రి ప్రారంభించి మాట్లాడారు. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని మంచినీటి కొరత ఏర్పడకుండా ముందస్తు చర్యలలో భాగంగా రామకో టిపురం గ్రామానికి అవనిగడ్డ శివారు కొత్త పేట ప్రాంతానికి మంచినీటిని అందించేందుకు ఈ పంప్‌హౌస్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ రెండు ప్రాంతాలకు మంచినీటి కొరత తీరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ, రామకోటిపురం సర్పంచ్‌లు గొరుముచ్చు ఉమా, ముడిమి లక్ష్మీ తిరుపతమ్మ, ఎం.పి.పి తుంగల సుమతీ, జడ్.పి.టి.సి చింతలపూడి లక్ష్మీనా రాయణ, ఎం.పి.డి.ఓ ఎం మరియాదేవి, పంచాయితీ కార్యదర్శి తోట శ్రీనివాసరావు, కాంట్రాక్టర్ టి.జగన్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## భూసం మల్లిబాబు వర లక్ష్మీదంపతులచే చండీహోమం



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** గూడూరు మం డలం మల్లవోలులో శ్రీ బాల చౌడేశ్వరి దేవి భజన మందిరం 7వ వార్షి కోత్సవం సందర్భంగా భూసం మల్లిబాబు వర లక్ష్మీదంపతులచే చండీ హోమం 108 మంది ము త్తైదువులు కుంకుమ పూజలు అనంతరం అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పాఠకులకు, మిత్రులకు విజ్ఞప్తి

నేటి దినపత్రిక సూర్య విలేకరులంటూ ఫేక్ ఐడీ కార్డులను వినియోగిస్తూ కొందరు చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు మా దృష్టికి వచ్చింది. ఎన్టీఆర్ - కృష్ణా జిల్లాలో ఈ విధంగా ఎవరైనా సూర్య విలేకరులంటూ మీ వద్దకు వచ్చినా.. లేదా ఏదైనా బెదిరింపులకు యత్నించినా వెంటనే మాకు తెలియజేయండి. వారిపై చట్టపరమైన చర్యలు తప్పకుండా తీసుకుంటామని తెలియజేస్తున్నాం...

ఇట్లు **ఎన్.వెంకట్,** ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో

ఫోన్ : 9642 980 999